

5లో

### టీఎన్జీవోయూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో
# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 03, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### వచ్చే దశాబ్ద కాలానికి ప్రణాళికలు
# రూపొందిస్తాం



- దశాబ్ది ఉత్సవాలను గర్వంగా, ఘనంగా జరుపుకుందాం
- అభివృద్ధి, సంక్షేమంలో మేటీ.. దశాబ్ద ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి
- తెలంగాణకు ఏ రాష్ట్రం లేదు సాటీ
- తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని విశ్లేషించిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం బ్యూరో, జూన్02-కెరటం న్యూస్:

స్వరాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ల కాలంలోనే అభివృద్ధి సంక్షేమ రంగాల్లో యావత్ భారతదేశం గర్వించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాల్లో భాగంగా లకారం ట్యాంక్ బండ్ పై తొలి రోజు వేడుకలను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇరుకైన, అస్థవ్యస్థంగా ఉన్న ఖమ్మం నగరాన్ని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దాదాపు 2వేల కోట్ల రూపాయల నిధులతో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించుకున్నామని, గొంగళి పురుగులా ఉన్న ఖమ్మం ను సీతాకొక చిలుకలా మార్చుకున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు కనీసం త్రాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డ రోజులు నాకు బాగా గుర్తున్నాయని ప్రతిరోజూ త్రాగునీటి ట్యాంకర్లు గల గల అంటూ రోడ్లపై తిరుగుతుండేవని, కానీ నేడు మిషన్ భగీరథ పథకం ద్వారా నగరంలో దాదాపు 45 వేల నల్లాల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని, వాటర్ ట్యాంకర్ ల అవసరమే లేకుండా పోయిందని పేర్కొన్నారు. మన ఖమ్మంను సొంత ఇల్లు వలే స్వచ్ఛంగా, సుందరంగా మలుచుకున్నమని, అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే, ఇంత పెద్ద ఎత్తున నిధులు మిగతా 2లో..

### చరమగీతం పాడే సమయం
# ఆసన్నమైంది!

- సుపరిపాలన కోసం నేడో రేపో మంచి నిర్ణయం
- అవతరణ వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం బ్యూరో, జూన్02-కెరటం న్యూస్:

తొమ్మిదేళ్ల అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది.. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో సుపరిపాలన కోసం మనమంతా కలిసి మంచి నిర్ణయం తీసుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి... ఇందుకు యావత్తు తెలంగాణ ప్రజానీకం సంసిద్ధం కావాలని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిగతా 2లో..



### 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి
# సోనియమ్మకు వందనం

- తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ సోనియమ్మకు రుణ పడి ఉంటుంది
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియమ్మకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇచ్చిన మాట తప్పకుండా ఆంధ్రప్రదేశ్ లో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజల గుండె చప్పుడు విన్న ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నిస్వార్ధ సేవకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. తరాలు మారిన యుగాలు మారిన యావత్ తెలంగాణ సమాజం సోనియమ్మకు రుణపడి ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఎంతో మంది అమరుల త్యాగాలకు ఊపిరి పోసిందని అన్నారు. ప్రత్యేక మిగతా 2లో..



# వచ్చే దశాబ్ద కాలానికి ప్రణాళికలు

# రూపొందిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

రావడం వల్లే మురికి కూపంలా ఉన్న ఖమ్మం.. నేడు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందని, ఇంతటి ప్రగతి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని, అందుకే ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారే హ్యాట్రిక్ సాధించబోతున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మేటిగా నిలిచిందని దేశవ్యాప్తంగా ఏ ఒక్క రాష్ట్రం కూడా తెలంగాణకు సాటి రాదని తెలిపారు. తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ వివరించారు.

రాష్ట్రంలో పుష్కలంగా సాగు నీటి సౌకర్యం వల్ల రాష్ట్రంలో మాగాణం రెండు కోట్ల ఎకరాలకు చేరుకుందని, అదనంగా కోటి ఎకరాలకు సాగు నీరు అందించడం రికార్డ్ అని, వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతు బంధు, రైతు బీమా రైతుల భవిష్యత్తుకు బాటలు వేశాయని అన్నారు. రాష్ట్రంలో 1,002 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, తెలంగాణ రాష్ట్రం



ఏర్పాటుకు ముందు కేవలం 298 గురుకులాలు మాత్రమే ఉండేవని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్యంలో రాష్ట్ర గణనీయమైన ప్రగతిని సాధించిందని, కేసిఆర్ కిట్, కేసిఆర్ న్యూట్రిషన్ కిట్, డయాగ్నొస్టిక్ సెంటర్స్, బస్తీ దవాఖానాలు, 33 మెడికల్ కాలేజీలు, వైద్యుల నియామకాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరచడం వంటి అనేక పురోగతిని సాధించామని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా నేడు విద్యుత్ సరఫరా సాగుతోందని అన్నారు. వివిధ వర్గాలకు పెన్షన్లు ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ, రాష్ట్రం సంక్షేమ బాటలో పయనిస్తోందని తెలిపారు.

అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ, ప్రణాళికా బద్ధంగా రాష్ట్రం పురోగతి సాధిస్తోంది అని, గడిచిన తొమ్మిదేళ్ళ అనుభవాలతో, రానున్న పదేళ్ల కాలానికి ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు వివరించారు. ఖమ్మం నగరంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులపై చిత్రీకరించిన నాడు – నేడు వీడియో ను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. ట్యాంక్ బండ్ పై వివిధ శాఖల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లను ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్ర్యమాలు నిర్వహించారు. చిన్నారులు పలు నృత్యాలతో, కళారూపాలతో అలరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ లు స్నేహలత మొగిలి, మధుసుధన్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వ్యారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు తదితరులు ఉన్నారు.



# చరమగీతం పాడే సమయం

# ఆసన్నమైంది!

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మంలోని పొంగు లేటి క్యాంపు కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడుతూ ఎంతో మంది యోధనుయోధులు, యువకులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, అన్ని కులాల వారు, అన్ని మతాల వారు ఇలా అనేక వర్గాలకు చెందిన వారంతా కలిసి కట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో మన కలలు అని కల్లాలుగానే ఈ కల్వకుంట్ల కుటుంబం మిగిల్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎవరికైనా లబ్ది చేకూరిందంటే అది ఒక కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో భాగస్వామ్యులైన ఉద్యమకారులకు న్యాయం చేయకపోగా వారి పై అక్రమ కేసులను బనాయించి నేటికి వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అడుగులకు మడుగులు ఒత్తేటోళ్లకే పెద్దపీట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అవినీతి, అక్రమ పాలనకు కాలం చెల్లే రోజులు వచ్చాయన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నేతలకు పరాభవం తప్పదని పొంగులేటి పేర్కొన్నారు. అనంతరం పలువురు తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు.

### మదన్ లాల్ క్యాంపు కార్యాలయం లో

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

వైరా, కెరటం న్యూస్

వైరా లో మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అమరవీరులకు నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదురి రామారావు,వైరా మునిసిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,వైరా సొసైటీ డైరెక్టర్ దొంతేబోయన వెంకటేశ్వర్లు,మాదినేని దుర్గా ప్రసాద్ ,కొత్తా వెంకటేశ్వరరావు,తన్నీరు నాగేశ్వరరావు,దేవరాజ్,,చింతలపూడి వెంకటేశ్వరరావు,అదురి ప్రేమ్,యంద్రతి గోపాలరావు,వల్లేపు రాము,బత్తుల లింగా రావు,నల్లబోలు వెంకట రెడ్డి, శెట్టిపల్లి శ్రీనివాస్ రావు, కోల్లి నాగేశ్వరరావు ,గుంటుపల్లి ముఖేష్,మాడుపల్లి క్రిష్ణా,ఏలురి నరసింహారావు,వీలసాగరం నరేష్,నారపోగు నాగరాజు, నాగరాజు,ఓంకార్,ఇలారపు వాసు,పుప్పల అనంతరమయ్య,రంగ సత్యనారాయణ,ఏడునుతల బుచ్చి రామారావు,కరుకొండ బోస్,కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.



### 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి

# సోనియమ్మకు వందనం

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశించిన సోనియా గాంధీ ఆకాంక్షలపై నేడు కేసీఆర్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలన దశాబ్ది కాలం కాకుండానే రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి శతాబ్ది కాలం నాటి రాష్ట్రం గా మార్చిన %దీ=ా% కు దశాబ్ది ఉత్సవాలు జరిపే అర్హత లేదన్నారు. నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదాలతో యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని విమర్శించారు. అమరుల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలిస్తున్న బీఆర్ఎస్ కు దశాబ్ది ఉత్సవాలు చేసే అర్హత లేదని ఉన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన మోసాలు అంతా ఇంత కాదని అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను వంచించాడని తెలిపారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో అధికారానెక్కి కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ పెద్దల దోపిడీ,రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీ మరియు ఖాళీలపై మోసపూరిత ప్రకటనలు పేపర్ లీకేజీలతో నిరుద్యోగులతో చెలగాటం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య హామీ గాలికి, ఎస్సీ సబ్ ప్లాన్ ఎత్తివేత, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ పై మోసం, అమెరికా కంపెనీ చేతుల్లో తెలంగాణ భూములు, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని హననం, రైతులకు రుణ మాఫీ లేదు,రైతులకు మద్దతు ధర లేదు, పంట



నష్టపరిహారం లేదు ఇవన్నీ 9 ఏళ్లలో కెసిఆర్ సాధించిన ప్రగతి ఇదా అని ఎద్దేవా చేశారు. ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దశాబ్ది ఉత్సవాలు చేయడం కేసీఆర్ అవివేకానికి అద్ధం పడుతుందని అన్నారు. సోనియాగాంధీ కలలు గన్న తెలంగాణను సాధించేంత వరకు పోరాటం చేస్తామని ప్రత్యేక తెలంగాణ ఏర్పరిచిన పార్టీకి తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడం పెద్ద పని కాదని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని ఆలోచించి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్,పాలేరు పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు లు మాట్లాడుతూ త్యాగాలు ఒకరివి భోగాలు మరొకరివి అని ఆత్మగౌరవం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం తుంగలోత్రొక్కి అన్ని వర్గాల ఆశలు నిరాశలు గా మిగిల్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐఎన్ టీయూసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కిసాన్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరబద్రం, టీపీసీసీ నాయకులు మద్ది శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజీ జడ్పిటీసీ పసుపులేటి దేవేంద్రం, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, ఆఫ్జల్, నగర బీసీ, మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, అబ్బాస్, గౌస్, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, భూక్యా బాలాజీ నాయక్, బిక్షపతి రాథోడ్, కందుల వీరబాబు, నూకారపు వెంకటేశ్వర్లు, దామా స్వరూప, కొత్తపల్లి పుష్ప, కాళంగి కనకరాజు, భోజడ్ల సత్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరావు, శ్రీశైలం, తూములూరి లక్ష్మీనరసింహారావు, పల్లా లింగయ్య, జహీబాయ్, సర్దార్ భాయ్, సక్రునాయక్, ఆనందరావు, రవి, నరేందర్, ముజాహిద్, రియాజ్, వేణు, శ్రీను, వాసిమ్, సాయి, చంద్రం, సుబ్బయ్య, వెంకటయ్య, మాధవరావు, యశ్వంత్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు

# ఖమ్మం విద్యార్థుల ఎంపిక

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాకు చెందిన 8 మంది విద్యార్థులు ఈనెల నాలుగో తేదీ నుంచి హైదరాబాద్ లో జరిగే యూటీటీ జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ ఛాంపియన్షిప్ కి ఎంపిక అయ్యారు. విద్యార్థుల వివరాలు పిట్టల మోహిత్, పరిటాల జ్వలిత్, పర్సా వంశిక, తల్లాడ బాల భారతి విద్యా భవన్ కు చెందిన కోటగిరి హితేష్ ఈ. హరిలు మరియు ఇద్దరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఉండటం గర్వకారణం జిల్లా గౌరవ కలెక్టర్ వారి చొరవతో ఖమ్మం మరియు దగ్గర ప్రాంతాల్లో గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్రీడల అన్వేషన్లో భాగంగా ఈ విద్యార్థినిలు టేబుల్ టెన్నిస్ ని గత సంవత్సరం ఎంపిక చేసుకోవడం జరిగింది ఖమ్మం మామిళ్ళ గూడెం లోని ప్రభుత్వ హై స్కూల్ నందు చదువుతున్న గద్దలసిరి మరియు టేకులపల్లి గురుకులాల్లో చదువుతున్న మామిడాల ధరణి ఎంపిక కావడం రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఎంపికైన క్రీడాకారులని సత్కరించి అభినందించారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ గజిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విష్ణు వారియర్ గారు






మరియు జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కురపాటి ప్రదీప్, ఉపాధ్యక్షులు తాళ్లూరి దిలీప్ చౌదరి, శ్రీ కొండ శ్రీధర్ డాక్టర్ మువ్వ రోహిత్, మహిళా క్రికెట్ కార్యదర్శి మహమ్మద్ మతిన్, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్, వాలీబాల్ కోచ్ అక్బర్ ఆలీ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘునందన్ కార్యదర్శి మందటి అనంత రాములు వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక అయిన విద్యార్థులను మరియు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి మరియు కోచ్ ఓలేటి సాంబమూర్తి ని అభినందించారు.



## ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవ వేడుకలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళ్ళు అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య . ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. క్యాంపు కార్యాలయంలో క్యాంప్ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించారు. బైపాస్ రోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు. మయూరి సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు అంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీ



కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ అమరవీరులకు టీజేఎఫ్ ఘన నివాళి

### ప్రభుత్వ సహకారంతోనే జర్నలిస్టులకు సంక్షేమాభివృద్ధి ఫలాలు

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను గుర్తు చేసుకుంటూ తెలంగాణ యూ నియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం శుక్రవారం మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జర్నలిస్టులు పడ్డ కష్టాలు, చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అందుకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం, ప్రెస్ అకాడమీ ఆద్వర్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక ఫండ్ ఏర్పాటుతో పాటు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. కరోనా విపత్కర కాలంలో ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన మేలును ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ కూడా పూర్తికావస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సహాయ కార్యదర్శి ఎస్కె జానీ పాషా, జిల్లా నాయకులు విజేత, ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వ రావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, తిరుపతిరావు, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ప్రెస్ క్లబ్ నేతలు ముత్యాల కోటేశ్వరావు, జీవన్ రెడ్డి, యూనియన్ నేతలు సాయి, పానకాలరావు, బండి కుమార్ మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరావు, శరత్, సతీష్, రామారావు, కూరపాటి నరేష్, సుబాన్, సంతోష్, ఉపేందర్, వెంకటేష్, రోషిరెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బి కుమార్, నాయుడు, సతీష్, వేణుగోపాల్, వంగూరి ఈశ్వరి, రోజా, భారతి, నల్లమోతు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎన్ వి, పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడాలి

### ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

దశాబ్ది ఉత్సవాల పేట రాజకీయ లబ్ధి పొందేందుకు కేసిఆర్ ఆడుతున్న నాటకాలకు తెలంగాణ ప్రజలు విశ్వసించరని ప్రజా ఆకాంక్షలు ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని అధికారాన్ని చేపట్టిన కేసీఆర్ . ఆప్రజాస్వామిక పాలనతో ప్రజలను హింసిస్తున్నారని ,దీనిపై ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పోరాడాలని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రంగారావు పిలుపునిచ్చారు జూన్ 2 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం మయూరి సెంటర్లో గల అమరవీరులకు నివాళి అర్పించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ భజన చేయించుకోవడం తప్ప ఆత్మగౌరవం గురించి అవకాశాల గురించి ఆకాంక్షల గురించి అడిగితే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన అన్నారు, ప్రాజెక్టులు కడతాను అన్న పేరిట లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేసి నిధులు తన కుటుంబానికి తీసుకొని నీళ్లను సముద్రం ఫాలో చేసిన ఘనత కెసిఆర్ ది అని ఆయన ఆరోపించారు




.కేసీఆర్ పాలనల్లో రాజ్యాంగ విలువలు కానీ రాజకీయ విలువల కానీ ఏమీ పాటించకుండా ఏకపక్షపాలన క కొనసాగిస్తున్నారని ప్రగతి భవన్లోకి ప్రజాప్రతినిధులను కానీ, సామాన్య ప్రజలు వెళ్లే అవకాశం లేకుండా వ్యవహరిస్తున్నారని. రైతాంగానికి రుణమాఫీ కౌలు రైతులకు పోడు రైతులకు పట్టాలు ,కేజీ టు పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్రూంలో ఇళ్ల స్థలాలు దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి పథకాలు తెలంగాణలో ఇప్పటివరకు కేసీఆర్ ప్రకటించిన రెండు ఎన్నికల్లో లబ్ధి పొందిన ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా 100% అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు. తన అవినీతిని తన మోసాల్ని కప్పి పెట్టుకోవడం కోసం రాజకీయ లబ్ధి కోసమే దశాబ్ద ఉత్సవాలు పేరిట నాటకాలు ఆడుతున్నారని తెలంగాణ ప్రజలు ఆ నాటకాలకు గురికారని ,కేసీఆర్ తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు శివలింగం మలిది నాగేశ్వరరావు సివై పుల్లయ్య జిరామయ్య ఆవుల అశోక్ శిరోమణి ఝాన్సీ మంగతాయ్ కే శ్రీను ఆజాద్ చందు రాకేష్ సత్తార్ పాల్గొన్నారు.




# ప్రజల హృదయాల్లో నిలిచిన నిస్వార్థపరుడు టీవీ చౌదరి

కొణిజర్ల, కెరటం న్యూస్

సుదీర్ఘకాలం నిస్వార్థ రాజకీయ జీవితాన్ని గడిపి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు అమరజీవి కామ్రేడ్ టీవీ చౌదరి అని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కొనియాడారు శుక్రవారం స్థానిక దొండపాటి భవన్లో స్వర్ణ రమేష్ అధ్యక్షులు టీవీ చౌదరి వర్ధంతి సభలో వారు పాల్గొని చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల్లో టీవీ చౌదరి గారి పాత్ర కీలకమైందని వారు పేర్కొన్నారు పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం కోసం తను అనునిత్యం ఆలోచించే వారు తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేస్తూ నేటి తరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి నిబద్ధత కలిగిన నాయకుడు టీవీ చౌదరి అని అన్నారు ఈ వర్ధంతి సభలో గ్రామ కార్యదర్శి స్వర్ణ రమేష్ బండారి పుల్లయ్య తోటపల్లి సీతారాములు కొమ్మినేని వెంకయ్య తండు సోమయ్య ఆడప బాబు తుప్పతి రామారావు ఎస్కే రజాక్ రాంబాబు చింతల ఆది రెడ్డి రాయల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం విద్యార్థుల ఎంపిక

ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లాకు చెందిన 8 మంది విద్యార్థులు ఈనెల నాలుగో తేదీ నుంచి హైదరాబాద్ లో జరిగే యూటీటీ జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ ఛాంపియన్షిప్ కి ఎంపిక అయ్యారు విద్యార్థుల వివరాలు పిట్టల మోహిత్, పరిటాల జ్వలిత్, పర్శా వంశిక, తల్లాడ బాల భారతి విద్యా భవన్ కు చెందిన కోటగిరి హితేష్ ఈ. హరిలు మరియు ఇద్దరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఉండటం గర్వకారణం జిల్లా గౌరవ కలెక్టర్ వారి చొరవతో ఖమ్మం మరియు దగ్గర పాంతాల్లో గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్రీడల అన్వేషన్లో భాగంగా ఈ విద్యార్థినిలు టేబుల్ టెన్నిస్ ని గత సంవత్సరం ఎంపిక చేసుకోవడం జరిగింది ఖమ్మం మామిళ్ళ గూడెం లోని ప్రభుత్వ హై స్కూల్ నందు చదువుతున్న గద్దలసిరి మరియు టేకులపల్లి గురుకులాల్లో చదువుతున్న మామిడాల ధరణి ఎంపిక కావడం రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఎంపికైన క్రీడాకారులని సత్కరించి అభినందించారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విష్ణు వారియర్ గారు మరియు జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కురపాటి ప్రదీప్, ఉపాధ్యక్షులు తాళ్లూరి దిలీప్ చౌదరి, శ్రీ కొండ శ్రీధర్ డాక్టర్ మువ్వ రోహిత్, మహిళా క్రికెట్ కార్యదర్శి మహమ్మద్ మతిన్, జిల్లా అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్, వాలీబాల్ కోచ్ అక్బర్ ఆలీ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘునందన్ కార్యదర్శి మందటి అనంత రాములు వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక అయిన విద్యార్థులను మరియు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి మరియు కోచ్ ఓలేటి సాంబమూర్తి ని అభినందించారు.

# మంత్రి కృషి ఫలితమే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

**జర్నలిస్టుల పక్షాన పోరాడేది టీజేఎఫ్ మాత్రమే**

**టియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ప్రెస్ క్లబ్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు**

**భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు**




ఖమ్మం, జూన్ 2, కెరటం న్యూస్

తెలంగాణలో నాటి నుంచి నేటి వరకు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో సాగిన ఉద్యమాల ఫలితంగానే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, నాడు వంట వార్పు నుంచి నేడు ఇళ్ల స్థలాల సాధన వరకు అనేక ఉద్యమాలు, ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) దేనని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. తమ సంఘం అనేక విజ్ఞప్తుల మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందించి ప్రభుత్వానికి టీజేఎఫ్ కు పేగుబంధం ఉందని, ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాదేనని ఆనాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్




క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ వేదికలకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల పక్షాన కొట్లాడి పోరాడేది, అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించేది తమ యూనియన్ మాత్రమే నని, ఒక నిబద్ధతతో కూడిన భావజాలంతో ముందుకు వెళుతున్నామని, తాము చేసిన పోరాట ఫలితంగా త్వరలో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కొందరు చేసే తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిజాయితీతో జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేస్తారనే నమ్మకం ఉందని, ఆయన కృషి ఎప్పటికీ మరువలేనిమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేనివిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అభివృద్ధి జరుగుతుందని, జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ ఇచ్చిన సూచనలు, సలహాలు మేరకు ప్రెస్ క్లబ్ కమిటీ కృషి చేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు ఐక్యతతో సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు-పిడిఎస్‌యు




ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం లాటీలు తూటాలు లెక్కచేయకుండా రాష్ట్ర కోసం నీళ్ళు నిధుల నియామకాలు కోసం పోరాటాలు చేసి అమరులైన తెలంగాణ విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు. రోజు పి డి ఎస్ యు. ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లిపి డి యస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్,మస్తాన్ లు మాట్లాడుతూ .నాటి తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి అమరులైనటువంటి విద్యార్థులు ఏ ఆశాల కోసం తమ నిండు ప్రాణాలను బలిగొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక రైతన్న సమస్యలు,విద్యార్థుల సమస్యలు,నిరుద్యోగ సమస్యను,మహిళా సమస్యలను, పరిష్కరించకపోగా నేడు విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు ఇవ్వలేక ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి నుంచి ఐదో తారీకు వరకు జీతాలు ఇవ్వలేక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం మాత్రం నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్లు ఎలా ఖర్చు పెడుతుందో అర్థం కావడంలేదని వారన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం లాటీలు తూటాలు లెక్కచేయకుండా రాష్ట్ర%శీ% కోసం నీళ్ళు నిధుల నియామకాలు కోసం పోరాటాలు చేసి అమరులైన తెలంగాణ విద్యార్థి వీర్ల ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారు అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు క్రాంతి, ఆర్కే, చలపతి పాల్గొన్నారు.



# రామాలయంలో గాలిగోపురం ప్రతిష్ఠ

**హాజరైన ఎంపీ ఎంపీ రవిచంద్ర దంపతులు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం ఎన్ఎస్పీ కాలనీలోని సీతారామాంజనేయ ఆలయ మహారాజ గాలిగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి దంపతుల కు వేద పండితులు పూర్ణకుంభం,మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.గాలి గోపురంతో పాటు ప్రతిష్ఠాపన జరిగిన లక్ష్మీదేవి, అండాలు, గోదాదేవి జయవిజయ అమ్మ వార్లకు, శ్రీసీతారామచంద్ర, ఆంజనేయ స్వాములకు రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాజగోపురం ప్రతిష్ట అనంతరం ఆలయ మెట్ల మార్గం నుంచి అతిథులు, భక్తులు రాజ ప్రవేశం చేశారు. కార్య క్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పోరేటర్లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి వీరభద్రం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శ్రీరామ భక్తమండలి ఛైర్మన్ మోత్కూరు మురళీధర్ రావు, ఆలయ పూజారి వెంకటరమణాచార్యులు, నగర ప్రముఖులు పారా నాగేశ్వరరావు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు పాల్గొన్నారు.

## టీఎన్జీవోయూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో...

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఉన్న టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అప్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను సహచర ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా మయూరి సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు అంజలి ఘటించి. నివాళులర్పించారు తొలుత ఐడిఓసి లోని న్యూ కలెక్టరేట్ లో జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారిని,జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ని సహచర ఉద్యోగులతో కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలో భాగంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అప్జల్ హసన్ జెండా ఆవిష్కరించి సహచర యూనియన్ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులుబాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్యోగులు,విద్యార్థుల అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. ఉద్యోగులకు తొమ్మిదేళ్లు గడిచిన పూర్తి స్థాయిలో అమలు కానీ సంక్షేమ ఫలాలు అమలు జరగాలని కోరారు.టీఎన్జీవో యూనియన్ జిల్లా పక్షాన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కేసీఆర్ గారు సానుకూలంగా స్పందించి ఉద్యోగుల సమస్యలైన డీఏ,పీఆర్సీ,ఐ ఆర్ ఎంప్లాయీ హెల్త్ స్కిం వంటి వాటిపై నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరిశ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీరనారాయణ,ఉపాధ్యక్షులు ఎమ్ డి మజీద్ ,ట్రెజరర్ భాగం పవన్ ,టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నాగుల్ మీరా .కట్టా నవీన్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,సెక్రెటరీ స్వప్న , ఏ జ్యోతి ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీలు బుద్దా రామకృష్ణ,ప్రసాద్,వై.శ్రీనివాసరావు,యూసఫ్ అహ్మద్ ,నగేష్ ,దేవేందర్,ఉపేందర్,పిరంగి శ్రీను,ఎస్.పాల్, ఎస్.వెంకట్ రెడ్డి, సురేష్, పురుషోత్తం రెడ్డి,లోకేష్,విజయ్ కుమార్,అశ్విని,ఎ. జ్యోతి,మల్లీశ్వరి మరియు అన్ని ఫోరమ్,యూనిట్ ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.










## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర కమిటీ సమావేశం ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఈరోజు నుండి ఏడవ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్నామని ఈ యొక్క శిక్షణ తరగతులకు జిల్లాల నుండి ప్రతినిధులు హాజరై భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ పోరాటాలు విద్యారంగ సమస్యల పరిష్కారాలు ఏ విధంగా విద్యార్థుల్లోకి వెళ్లాలి విద్యార్థులు చదువుతూ చదువుకై ఏ విధంగా పోరాడాలని అంశాల పైన అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలను బి తిప్పి కొట్టే దానికోసం ఈ రాష్ట్ర విద్యార్థి ఉద్యమ నాయకులను ఆ విధంగా తయారు చేసే దానికోసం ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని శిక్షణ తరగతులను విద్యావేత్తలు విద్యార్థులు ప్రముఖులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు సమీరా నవ్యా,సమ,రాగిణి రఘు వీరేందర్ ,శరత్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

**సిపిఎం నేత భూక్యా వీరభద్రం**



**కొణిజర్ల, కెరటం న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం కోరారు. సిపిఎం వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కొణిజర్ల మండలం లక్ష్మీపురంలో తోట నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. రైతంగ సమస్యలు పోడు భూములు సాగు చేస్తున్న రైతులందరికీ హక్కు పత్రాలు వచ్చే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షం తుఫాన్ తో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పదివేల నష్టపరిహారం ఇస్తానని ప్రకటించి ఇప్పటివరకు అందించకపోవడం సరైనది కాదని వెంటనే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అప్పులు రుణమాఫీ వెంటనే ప్రకటించాలని కోరారు నిరుపేదాలకు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలని సౌకర్యాలు కల్పించాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులను బలపరిస్తేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు. పాలనలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవటంలో వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. దశాబ్ద ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు దొంతబోయిన నాగేశ్వరరావు వజ్జా రామారావు ఏర్పుల రాములు, చింతపల్లి ప్రసాద్ డాక్టర్ బోయినపల్లి శ్రీనివాసరావు, బానోతు హరిచంద్, ఇటికల లెనిన్, కావూరి సత్యనారాయణ ,జట్ల రవికుమార్, ధరావత్ నరసింహారావు, రామయ్య మోసయ తదితరులు పాల్గొన్నారు.

# పలకరింపులు-పరామర్శలు-ఆశీర్వాదాలు

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం / కొత్తగూడెం, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివా స రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటిం చారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, చింతకాని, వైరా, సుజాతనగర్, పాల్వంచ, పిన పాక, మణుగూరు, లక్ష్మీదే విపల్లి తదితర మండ లాల్లోని పలు గ్రామాలను సందర్శిం చారు. ఆయా గ్రామాలలో పలు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించారు. పలు బాధిత కుటుం బాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయా లను కూడా అందజేశారు. వివాహాది శుభకార్యక్ర మాల కు హాజరై ఆశీర్వాదాలు అందజేశారు. నూతన పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు. పలు ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమా ల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావ్, డాక్టర్ కోటా రాంబాబు, సుధాకర్, విజయబాయి, ఊకంటి గోపాలరావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, గుమ్మా రోషయ్య, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ తదితరులున్నారు.





